


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం 30 సెప్టెంబర్ 2025 పేజీలు 05

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్


## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని 17వ వార్డు అశోక్ రోడ్ కు చెందిన పాదం శ్రీలత, పూదరి శ్రీనివాస్ భార్యాభర్తల తాము ఇద్దరము దివ్యాంగులమని, గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ప్లాస్టరింగ్ దశలో ఉందని,మున్సిపల్ జాబితాలో ఎల్ 1లో ఉన్నామని, తమ పరిస్థితిని పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు వర్తింప చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ( మిగితా ... 2లో )

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



.. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

2లో

## పిర్యాదుల విభాగానికి భారీ స్పందన

**- 56 ఫిర్యాదుల స్వీకరణ, వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు**

**- ఎస్పీ అఖిల్ మహాజన్**

2 లో



### ఎన్నికల విధులు పకడ్బందీగా

## నిర్వహించాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు- 2025 ,జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికల నిర్వహణలో భాగంగా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అందించిన శిక్షణ కార్యక్రమానికి కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్‌లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని తెలిపారు. నోటిఫికేషన్ విడుదల అయినందున ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి విధులు నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్ బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని,నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహలు ఉన్నట్లయితే నివృత్తి చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బాసర సరస్వతి అమ్మవారిని

## దర్శించుకున్న జిల్లా కలెక్టర్

### అభిలాష అభినవ్ దంపతులు



**ముథోల్,సెప్టెంబర్29,సూర్య మేజర్ న్యూస్ :** మూల నక్షత్రం పర్వదినం సందర్భంగా బాసర సరస్వతి అమ్మవారిని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ దంపతులు దర్శించుకున్నారు.బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో సోమవారం జరిగిన మూల నక్షత్రం ప్రత్యేక దర్శనానికి జిల్లా కలెక్టర్ దంపతులకు ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ఘన స్వాగతం పలికారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మూల నక్షత్రం పర్వదినం సందర్భంగా వేలాది మంది భక్తులు బాసర సరస్వతి అమ్మవారి దర్శనానికి రానున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.అనంతరం భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ స్వయంగా ఆలయ ప్రాంగణంలో పరిశీలించి, ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్,సెప్టెంబర్ 29,సూర్య మేజర్ న్యూస్ :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిగా పని చేస్తున్న సజీవన్ పదవీ విరమణ పొందిన సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమానికి జిల్లా ఎస్.పి. కాంతిలాల్ సుభాష్, అధికారులతో కలిసి హాజరై సజీవన్ దంపతులను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేసి అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించడంలో ప్రభుత్వ ఉద్యోగి పాత్ర కీలకమైనదని అన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవి విరమణ తప్పనిసరి అని,పదవి విరమణ పొందిన తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రతక మంటారా....! చావమంటారా..?

**- శృతి మించిన డీజే లతో విసుగెత్తిన ప్రజల ఆవేదన**



2లో

### దుర్గాదేవి నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా

## అన్ని ఏర్పాటులను పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్.** దుర్గాదేవి నిమజ్జనానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని దుర్గాదేవి విగ్రహాలను నిమజ్జనం చేసే వినాయక సాగర్ చెరువు (బంగల్పేట్ చెరువు) ను కలెక్టర్ పరిశీలించారు. చెరువుగట్టు వెంబడి రక్షణ కోసం ఏర్పాటుచేసిన బారికేడ్లను పరిశీలించారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దుర్గాదేవి విగ్రహాల నిమజ్జనంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని చెప్పారు. మెరుగైన లైటింగ్ తో పాటు, క్రేన్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ఎవరు చెరువులోకి దిగకుండా ఉండేలా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కార్యక్రమం పూర్తయిన వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు.అంతకుముందు కలెక్టర్, బంగల్పేట్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన కలెక్టర్ కు పూజారులు ఘన స్వాగతం పలికారు. మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కలెక్టర్ కు అమ్మవారి ఫోటోను బహుకరించారు. పూజారులు ఆలయ చరిత్రను, విశిష్టతను వివరించారు. దసరా పర్వదినం సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మున్సిపల్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# పజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి .. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...



కాసిపేట మండలం మల్కేపల్లి గ్రామానికి చెందిన కసాడి శ్రీనివాస్ 1993 వరకు తమ గ్రామం ఎస్.సి.రిజర్వుడ్ సర్పంచ్‌గా పరిగణించబడిందని, 2001లో కొందరి నిర్లక్ష్యం కారణంగా ఎస్.టి. రిజర్వుడ్‌గా మార్చబడిందని,ప్రస్తుత ఎన్నికల నిర్వహణలో రిజర్వేషన్ మార్చగలరని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన హరికిషన్ పాండే పట్టణంలోని యువ సంఘటన పాఠశాల సమీపంలో గల వాటర్ ట్యాంక్ శిథిలావస్థలో ఉందని,ఎలాంటి ప్రమాదం జరగకముందే తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండల కేంద్రానికి చెందిన కె.శ్రీనివాస్ తాను కొనుగోలు చేసిన భూమిలోనికి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్న వ్యక్తి అక్రమంగా చొరబడి నిర్మాణం చేపడుతున్నాడని,ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన పిన్న సాయితేజ తాను సాదాబైనమా ద్వారా కొనుగోలు చేసిన భూమిని క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకోగా తిరస్కరించడం జరిగిందని, ఈ విషయమై దరఖాస్తును పునరుద్ధరించి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి ఆలయ అభివృద్ధికి కృషి

### .. ఎమ్మెల్యే పాయల్ శంకర్

**బేల, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రంలోని అతి పురాతనమైన మహంకాళి ఆలయ అభివృద్ధికి దేవాదాయ శాఖ ద్వారా రూ: 25 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే



పాయల్ శంకర్ అన్నారు. సోమవారం మహంకాళి ఆలయంలో నిర్వహించిన మహా హారతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహంకాళి ఆలయానికి ఎంతో విశిష్టత ఉందని అన్నారు. ఆలయ నిర్మాణంలో భక్తులు సైతం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

## బ్రతక మంటారా.... చావమంటారా!

### - శృతి మించిన డీజే లతో విసుగెత్తిన ప్రజల ఆవేదన

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 29 సూర్య మేజర్ న్యూస్**

జిల్లావ్యాప్తంగా డీ జే శబ్దాలు శృతిమించడంతో ప్రజలు విసుగెత్తిపోతున్నారు. బతకమంటారా... చావమంటారా అని సంబంధిత అధికారులను ప్రశ్నిస్తున్నారు. పెండ్లిలకు, శుభకార్యాలకు, పండుగలకు, ఊరేగింపులకు, చిన్నచిన్న కార్యక్రమాలకు కూడా డీజేలు ఉపయోగించడంతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. సంప్రదాయబద్ధంగా చేయవలసిన పండుగలను, వివిధ కార్యక్రమాలను డీజే శబ్దాల మధ్య జరపడం ఏమిటని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క డీజే పెడితే తమకు అభ్యంతరం లేదని, కానీ ఐదు ఆరు డిజేలు పెట్టడంతో వాటి నుండి వచ్చే శబ్దమును భరించలేకపోతున్నామని అంటున్నారు. శృతి మించిన డీజే శబ్దాలకు చిన్న పిల్లలు నిద్రపోవడం లేదని, కొంతమంది పిల్లలు ఏడుస్తున్నారని, విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతుందని, గుండె సంబంధిత రోగులు శబ్దాన్ని భరించలేకపోతున్నారని అంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానవతా దృక్పథంతో డీజే లను నిషేధించాలని, వాటి స్థానంలో గతంలో ఉన్నటువంటి సౌండ్ బాక్స్ లను, మైకులను ఏర్పాటు చేయాలని అంటున్నారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు డీజే లతో ప్రజలు పడుతున్న బాధలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు. భయంకరమైన డీజే శబ్దాలు మనిషి ఆరోగ్యం పై దుష్ప్రభావాలు చూపుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే డీజేలను వెంటనే నిషేదించాలని, ఆ దిశగా ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## భూమి అగ్రిమెంట్ నకిలీ పత్రాలు సృష్టించి ఘరానా మోసం

**- 45 లక్షల తో ఉడాయించిన కేటుగాళ్లు.**
**- బట్వాన్పల్లి గ్రామంలో కేటుగాళ్ళ ఇంటి ఎదుట పంది మాంసంతో వినూత్న నిరసన - పోలీసులు ఇబ్బంది పెడితే పెట్రోల్ పోసుకొని చస్తామని స్పష్టీకరణ**

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:**



నకిలీ భూమి పత్రాలు సృష్టించి భూమి అమ్ముతామని నమ్మబలికి భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా తమ వద్ద రూ" 45 లక్షలు టోకరా వేశారని పేర్కొంటూ భాధితులు సోమవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం బట్వాన్ పల్లి గ్రామంలో రామటెంకి హరికృష్ణ, రామటెంకి శివ ఇంటి ఎదుట పంది మాంసంతో వినూత్న రీతిలో ధర్నా చేపట్టారు. తమను నమ్మించి మోసం చేసిన వారినుంచి తమ డబ్బులు తమకు ఇప్పించి న్యాయం చేయాలని బాధితులు నినాదాలు చేశారు. ఈ విషయంలో తమను పోలీసులు ఇబ్బందులు పెడితే పెట్రోల్ పోసుకొని సామూహికంగా ఆత్మహత్యకు పాల్పాడుతామని హేచ్చరించడం కలకలం రేపింది. బాధితులు ఎరుకల సామాజిక వర్గానికి చెందిన పెద్దపల్లి జిల్లా మంథని సమీపంలో గల దుబ్బపల్లికి చెందిన బాలాని గంగరాజు,పూజారి సమ్మయ్య,పూజారి నాగేష్,దాసరి శ్యామ్,గోపి,పోల రాములులు విలేకరులతో తమ గోడు వెళ్ళబుచ్చారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తాండూర్ మండలంలోని అచ్చలాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 340/1,341/బిలో 12 ఎకరాలు వ్యవసాయ భూమిని రాంటెంకి శివ, రాంటెంకి హరికృష్ణతో పాటు మరో ముగ్గురు వ్యక్తులు పాత మంచిర్యాలకు చెందిన బొలిశెట్టి భీమయ్యతో కలిసి విక్రయ ఒప్పందం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన తాతారావు, శ్రీనివాస రావులు పట్టాదారులు అని నకిలీ వ్యక్తిని చూపించి తమను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. డబ్బులు ఇచ్చేవరకు తాము ఆందోళన విరమించభోమని వారు స్పష్టం చేశారు. చేసేది ఏమి లేక పోలీసులు మిన్నకుండీ పోయారు.

## జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా

### జాసిన్త్ జోల్ బాధ్యతల స్వీకరణ

**ఆసిఫాబాద్ ప్రతినిధి,స్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా జాసిన్త్ జోల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.




### ప్రజావాణి దరఖాస్తులను

## త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఇటీవలి నిర్మల్ జిల్లాకు జల్ సంచాయ్ - జన భాగిధారి కార్యక్రమంలో అవార్డు లభించినందున, అధికారులను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తూ, మరిన్ని అవార్డులు సాధించి, జిల్లా పేరును దేశవ్యాప్తంగా నిలపాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరించి, ఎన్నికల నియమావిడి ముగిసి వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. కోడ్ ముగియగానే ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభిస్తామని అన్నారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. అధికారులంతా ఎన్నికల కోడ్‌ను తప్పనిసరి పాటించాలి ఆదేశించారు. ఎలక్షన్ కోడ్ జిల్లాలో పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## పిర్యాదుల విభాగానికి భారీ స్పందన

### - 56 ఫిర్యాదుల స్వీకరణ, వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు

### - ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ప్రజల ఫిర్యాదుల పట్ల బాధ్యతయుతంగా వ్యవహరిస్తూ వచ్చిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా దర్యాప్తును చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య



కార్యాలయంలో గ్రీవెన్స్ ప్రజా ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ సుదూర ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి నేరుగా విన్నవించుకున్నారు. సమస్యలను విన్న వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి ప్రజల సమస్యలను బాధ్యతాయుతంగా తీసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను పరిష్కరించినప్పుడు పోలీసుల పట్ల విశ్వాసం గౌరవం మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ఈరోజు పోలీసు ముఖ్య కార్యాలయంలో 56 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ నేరుగా స్వీకరించడం జరిగింది. భూ సమస్యలలో చట్టానికి లోబడి వ్యవహరిస్తూ ఉండాలని సూచించారు. ప్రజలను మోసగించే వారి పట్ల ఉపేక్షించేది లేదని ఎంతటి వారినైనా చట్టం దృష్టిలో సమానమైన అని ప్రతి ఒక్క బాధితునికి న్యాయం జరిగే విధంగా విచారణ చేపట్టాలని సూచించారు. ఫిర్యాదుల విభాగంలో ఈరోజు పలు భూ సమస్యలతో కూడిన ఫిర్యాదులు, కుటుంబ సమస్యలతో కూడిన ఫిర్యాదులు, భార్యాభర్తల సమస్యలతో ఫిర్యాదులు, వివిధ పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తు స్థితిగతులపై నేరస్తులను పట్టుకోవడంలో చేయవలసిన విధులపై గల ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత పోలీసు అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. జిల్లా ఎస్పీకి నేరుగా సమాచారం అందించాలన్న ఫిర్యాదులు చేయాలన్న 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం అందించవచ్చని ఫిర్యాదులను తెలియజేయవచ్చని తెలిపారు. సుదూర ప్రాంతాల వారు మరియు ఆసాంఘిక కార్యకలాపాల సమాచారం తెలియజేయాలనే వారు ఈ సేవను వినియోగించుకోవాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**.. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన వచ్చినందున నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు, బందోబస్తు, అధికారులు, సిబ్బంది నియామకం, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రక్షణ ఏర్పాట్లు ఇతర ఎన్నికల అంశాలకు సంబంధించి అధికారులు ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే ప్రచార అంశాలను వెంటనే తొలగించాలని, మీడియాలో వచ్చే ప్రకటనలు, సోషల్ మీడియాలో ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికలు ప్రతి జిల్లాలో రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని,



సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు ఎంపిక చేయబడిన జిల్లాలలో మూడు విడతలుగా, మిగతా జిల్లాలలో రెండు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నోటీసు జారీ, ఓటర్ల జాబితా ప్రదర్శన, నామినేషన్ల దాఖలు, పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, అప్పీలు, అప్పీళ్ల పరిష్కరణ, అభ్యర్థిత్వం ఉపసంహరణ, పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, పోలింగ్ నిర్వహణ, రీపోల్ ఉన్నట్లయితే సంబంధిత ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు, ప్రకటన ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సజావుగా చేపట్టాలని తెలిపారు.

రాష్ట్ర అదనపు డి.జి.పి. మహేష్ భగవత్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటి చర్యలకు తావు లేకుండా బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ భద్రత, సి. సి. టివి పర్యవేక్షణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన విడుదలైనందున రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అక్టోబర్ 23వ తేదీన నిర్వహించు మొదటి విడత ఎన్నికలలో 9 జెడ్.పి.టి.సి., 62 ఎం.పి.టి.సి. స్థానాలకు, అక్టోబర్ 27వ తేదీన నిర్వహించు రెండవ విడత ఎన్నికలలో 7 జెడ్.పి.టి.సి., 67 ఎం.పి.టి.సి. స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం



జరుగుతుందని తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యులకు జిల్లాలో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడతలో 7 మండలాలలో 114 సర్పంచ్, 996 వార్డు మెంబర్లకు, రెండవ విడతలో 5 మండలాలలో 102 సర్పంచ్, 868 వార్డు సభ్యులకు, మూడవ విడతలో 4 మండలాలలో 90 సర్పంచ్, 816 వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 306 గ్రామపంచాయతీలలో 2 వేల 680 వార్డులు, 306 గ్రామాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, మరొకసారి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో వివిధ విభాగాలకు సంబంధించిన నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు సరిపడా అందుబాటులో ఉన్నారని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నోడల్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

**నేరడిగొండ సెప్టెంబర్29సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని వాగ్దరి గ్రామానికి చెందిన మండల జనంసాక్షి విలేకరి జాదవ్ రామారావు, జాధవ్ భీంరావు ల తమ్ముడు జాదవ్ పరుశురాం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ముధోల్‌లో గెస్ట్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో



ఇటీవల అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందారు.సోమవారం రోజున ఇట్టి విషయం తెలుసుకొన పీఆర్టియు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడే నూర్ సింగ్ నాయక్ బంజారా ధర్మ ప్రచార్ నాయకులు ధర్మసోత్ అంబాజీ విష్ణు జాధవ్ అంబారావు లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బాధితుడి బంధుమిత్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత కు మహిళలు బోనాలతో ఊరేగింపు

**మామడ, సెప్టెంబర్ 29 , సూర్య మేజర్ న్యూస్.**

దివదుర్తి గ్రామంలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున దుర్గామాతకు మహిళలు బోనాలతో ఊరేగింపు గౌడ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు మహా అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సోదరులు గంగ గౌడ్ సురేష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రమణ గౌడ్ సంతోష్ గౌడ్ రాజేశ్వర్గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ డీలర్లకు ఎన్నిక ముందు ఇచ్చిన హామిని అమలు చేయాలి

**-కార్యాలయం ముందు రేషన్ డీలర్ల ఆందోళన - ఆరు నెలల కమిషన్ విడుదల చేయాలని డిమాండ్**

**మంచిర్యాల బ్యూరో, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలోని రేషన్ డీలర్లుకు ఎన్నికల ముందు ఇచ్చి హామిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని రేషన్ డీలర్ల మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మోటపలుకుల సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డితో కలిసి మాట్లాడుతూ "ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు ఆరు నెలల కమిషన్ ప్రభుత్వం విడుదల చేయకపోవడం వల్ల డీలర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు" అని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17,200 మంది రేషన్ డీలర్లు ఉన్నారని, అందులో 80 శాతం మంది పూర్తిగా ఈ పనిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని ఆయన వివరించారు. "గవర్నమెంట్ ఉద్యోగులకు జీతాలు నెలకొకసారి వస్తున్నాయి. కానీ మా డీలర్లకు ఆరు



నెలలుగా ఒక్క రూపాయి కూడా రాకపోవడం అన్యాయం" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంతకుముందు ఢిల్లీలో ధర్నా చేసినప్పుడు కేంద్ర-రాష్ట్ర పౌరసరఫరాల మంత్రులు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, డీలర్ల గౌరవ వేతనం రూ.5,000, కమిషన్ రూ.ర300 చెల్లిస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు."పేదలకు సక్రమంగా బియ్యం పంచి రాష్ట్రానికి అవార్డులు తెచ్చిపెట్టిన రేషన్ డీలర్లను ఇంత నిర్లక్ష్యంగా చూడకూడదు. వెంటనే పెండింగ్‌లో ఉన్న కమిషన్ విడుదల చేసి, ప్రకటించిన గౌరవ వేతనం అమలు చేయాలని" సత్యనారాయణ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాలో డిమాండ్లతో కూడిన మీద పత్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు, పాటు కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, పెద్ద సంఖ్యలో డీలర్లు పాల్గొన్నారు.

# మహా పోచమ్మ గంగా నీళ్ల జాతర విజయవంతం

**సారంగాపూర్,సెప్టెంబర్ 30,సూర్య మేజర్ న్యూస్**

అడెల్లి మహా పోచమ్మ గంగ నీళ్ల జాతర



విజయవంతంగా ముగిసింది అని ఆలయ చైర్మన్ సింగం భోజగౌడ్ అన్నారు. రెండు రోజులపాటు కొనసాగిన జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కాకుండా ఏర్పాట్లు చేశామని,అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడంతో జాతర విజయవంతంగా ముగిసిందని,ఆయన వెల్లడించారు. జాతర విజయవంతనికి కృషి చేసిన ధర్మకర్తల మండలి సభ్యులకు,అడెల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు,పోలీస్‌శాఖ,రెవెన్యూ శాఖ, మత్స్యశాఖ, పంచాయతీరాజ్,ఆరోగ్య విద్యుత్ శాఖ,ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయలకు కృతజ్ఞతలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 29,సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయంలో 2012-13 విద్యాసంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో ఆదివారము పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు గౌరవంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. పిల్లలు



ఎదిగినపుడు తల్లితండ్రులకు పుత్రోత్సాహం ఎలాగో, అలాగే విద్యార్థులు ఉద్యోగులుగా, వ్యాపారవేత్తలుగా, రాజకీయనాయకులుగా ఎదిగినప్పుడే ఉపాధ్యాయులుగా మేము సంతోషపడతామని హితవు పలికారు. ఇన్నాళ్లైన చదువు నేర్పిన గురువులను గుర్తుంచుకుని ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పరిచి నందుకు విద్యార్థులను అభినందించారు. అలనాటి తీపి జ్ఞాపకాలను నేమరు వేసుకుంటూ సాయంత్రం వరకు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ రాజన్న ,రత్నాకర్, ఉపాధ్యాయులు ,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com



### బాధిత కుటుంబ సభ్యులను పరమర్శించిన తెలంగాణ పిఆర్టియు

## జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్ సింగ్ నాయక్

**నేరడిగొండ సెప్టెంబర్29సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని వాగ్దరి గ్రామానికి చెందిన మండల జనంసాక్షి విలేకరి జాదవ్ రామారావు, జాధవ్ భీంరావు ల తమ్ముడు జాదవ్ పరుశురాం గిరిజన సంక్షేమ



గురుకుల పాఠశాల ముధోల్ లో గెస్ట్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఇటీవల అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందారు.సోమవారం రోజున ఇట్టి విషయం తెలుసుకొన పీఆర్టియు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడే నూర్ సింగ్ నాయక్ బంజారా ధర్మ ప్రచార్ నాయకులు ధర్మసోత్ అంబాజీ విష్ణు జాధవ్ అంబారావు లు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బాధితుడి బంధుమిత్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు

**సారంగాపూర్, సెప్టెంబర్ 30, సూర్య మేజర్ న్యూస్:**

రెండవ సాధారణ ఎన్నికల కోసం ఎంపిక చేసిన ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు తెలిపారు. జెడ్పిటిసి, ఎంపీటీసీ,సర్పంచుల ఎన్నికల కోసం ఎంపిక చేసిన 124 మంది పిఓలకు,శిక్షణ తరగతులను సోమవారం రోజు నిర్వహించినట్లు ఆయన



వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సంధ్యారాణి,ఎంపీఓ అజీజ్ ఖాన్,రిసోర్స్ పర్సన్స్ నారాయణరెడ్డి,రమేష్,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ దసరా పండుగ లకు సౌకర్యాలు కల్పించాలి

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 29 సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ మున్సిపాలిటీ లో నిర్వహించనున్న బతుకమ్మ, దసరా పండుగలకు అధికారులు సౌకర్యాలు కల్పించాలని బీ ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గౌరికర్ రాజు సోమవారం ఒక ప్రకటనలో కోరినారు.



మున్సిపాలిటీలో అంతర్గత రోడ్లు గుంతలు పడి అధ్వానంగా ఉన్నాయని, వాటిని వెంటనే మొరంతో నింపాలని అన్నారు. ఆయా కాలనీలో వీధి దీపాలు వెలుగకపోవడంతో బతుకమ్మ ఆడే మహిళలకు ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయని, వెంటనే ఆయా కాలనీలలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. రహదారులు గుంతల మయంగా మారడంతో దుర్గమ్మ నిమజ్జనం రోజు, బతుకమ్మ పండుగ రోజు గుంతలతో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని గుంతలను పూడ్చివేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరినారు.

## ఎలక్షన్ సిబ్బందికి శిక్షణ

**ఖానాపూర్ టౌన్ సెప్టెంబర్ 29 సూర్య మేజర్ న్యూస్:**

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బందికి సోమవారం ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో అధికారులు శిక్షణ నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఎలా వ్యవహరించాలనే విషయములో పెంబి,ఖానాపూర్ లకు సంబంధించిన పోలింగ్ అధికారులు, సహాయక పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం సిబ్బంది అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏం.పి.డి.ఓ లు రమాకాంత్,రమేష్, ఏం.పి.ఓ.లు చిక్యాల రత్నాకర్ రావు,అనిల్, శిక్షణ సిబ్బంది నడిమెట్ల లక్ష్మణ్,షేక్ ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.



### ఎస్ టి గ్రామ పంచాయతీలను బిసి రిజర్వేషన్‌గా

## ఇచ్చారని ఎస్టి రిజర్వేషన్‌గా మార్పు చేయాలని

### కలెక్టర్ కు వినతి పత్రం లైవ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్

**నేరడిగొండ. సెప్టెంబర్ 29. సూర్య మేజర్ న్యూస్:**

నేరడిగొండ మండలంలోని సవర్గం, పీసర ఆరేపల్లి గిరిజన గ్రామాలలో బీసీ కుటుంబాలు లేకున్న బీసీ రిజర్వేషన్ ఇచ్చారని సోమవారం లైవ్ జిల్లా అధ్యక్షులు మహేందర్ జాదవ్ కలెక్టర్ కు గిరిజన నాయకులు వినతిపత్రం



అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కోడ్ రావడంతో నా చేతిలో ఏమీ లేదు, ప్రభుత్వం ఎలా రిజర్వేషన్లు ఇచ్చిందో అలా చేశామని కలెక్టర్ రాజార్షి షా అన్నారని తెలిపారు. అవకాశం వస్తే ఎస్టి రిజర్వేషన్ గా మారుస్తానని కలెక్టర్ అన్నారని మహేందర్ జాదవ్ తెలిపారు. పుట్టుకతోటి గిరిజన ఆదివాసి గ్రామాలలో ఎప్పుడు లేని విధంగా గ్రామ మండలాధికారుల నిర్లక్ష్యంతోటే గ్రామపంచాయతీలో బీసీ రిజర్వేషన్ రావడం జరిగిందని మహేందర్ జాదవ్ అన్నారు. మూడు గ్రామపంచాయతీలను ఎస్టీ రిజర్వేషన్ గా మారాల్సిందేనని లేదనుకుంటా కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని మహేందర్ జాదవ్ తెలిపారు. కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారు బైరి రాజేందర్, మాజీ సర్పంచ్ రవీందర్ బానోత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దావుల భోజన్న తదితరులు ఉన్నారు.

## గోదావరి తీరాన్ని పరిశీలించిన తహసిల్దార్

**దస్తురాబాద్, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని గోదావరి తీర ప్రాంతలైన రాంపూర్, భూత్కూర్, దేవునిగూడెం, మున్యాల, గోడిసిర్యాల నేల రోజులుగా ఏకాదటిగా ప్రవహిస్తున్న గోదావరి ప్రవాహాన్ని సోమవారం తహసీల్దార్ విశ్వంబర్ పరిశీలించారు. నీట మునిగిన పొలాలను చూసి పరిశీలన చేశారు. అయన వెంట నాయబ్ తహసీల్దార్ యాదవ రావు, సీనియర్ అసిస్టెంట్ సంతోష్ తదితరులు ఉన్నారు.



## రిపోర్టర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ముధోల్,సెప్టెంబర్ 29,సూర్య మేజర్ న్యూస్:**

ముధోల్ కు చెందిన జర్నలిస్ట్ సోన్ కాంబ్లీ రాహుల్ తండ్రి రాంజీ ఇటీవల మృతి చెందారు.ఈ విషయాన్ని తెలుసుకున్న ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్



పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణ రావు పటేల్ బాధిత కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భైంసా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే, ముధోల్ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ సాయ రెడ్డి, నాయకులు రావుల శ్రీనివాస్, కిషన్ పటేల్, కిషన్ పతంగే, రమేష్, ఖాలీద్ పటేల్, దిగంబర్, పల్లె నగేష్, ప్రేమ్ నాథ్ రెడ్డి, భోజందర్ రెడ్డి, నజీమ్, షకీల్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

### నూతన పెట్రోల్ పంపుని ప్రారంభించిన

## మాజీ ఎమ్మెల్యే భోస్లె నారాయణ్ రావు పాటిల్

**ముధోల్, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:**

ముధోల్ మండల కేంద్రంలో డాక్టర్ సిద్ధిక్ నూతన నయారా పెట్రోల్ బంకుని ముధోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భోస్లె నారాయణ్ రావు పాటిల్ ముందుగా తన వాహనంలో డీజిల్ ని వేసుకొని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన వ్యాపారం మంచి లాభాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ చంద్రే,ముత్యం రెడ్డి,కిషన్ పాటిల్



పంతంజే,అజిజ్,ముధోల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగారెడ్డి,మాజీ ఎంపీపీ సాయి రెడ్డి,చంద్రకాంత్,కుబీర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బషీర్ఉదిన్,సీనియర్ నాయకులు బంక బాబు,శ్రీనివాస్ జడే,రామచంద్ర రెడ్డి,శ్యాంరావు పాటిల్, ఎస్.కె.నాజిమ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టిపిపి లో ప్రమాదం - సిఐఎస్ఎఫ్ ఏఎస్ఐ మృతి

**జైపూర్, సెప్టెంబర్ 29. సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి)లో ఆదివారం రాత్రి ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఏఎస్ఐ నరహరి అర్జున సారథి (56) విధుల్లో ఉండగా ప్రమాదానికి గురై మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారయిరాత్రి డ్యూటీలో ఉన్న అర్జున సారథి,



పరిపాలన భవనం సమీపంలోని ప్రధాన గేటును ఎత్తే ప్రయత్నం చేస్తుండగా గేటు ఒక్కసారిగా అదుపు తప్పి ఆయనపై పడింది. తీవ్ర గాయాలతో పడిపోయిన బాధితుడిని తోటి సిబ్బంది వెంటనే గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించగా, అక్కడికి చేరుకునే లోపే వైద్యులు ఆయనను మృతిగా ప్రకటించారు. మృతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా, కొచ్చర్ల గ్రామానికి చెందినవారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై జైపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. ఈ సంఘటనతో ఎస్టిపిపి ప్రాంగణం విషాదచ్ఛాయలో మునిగిపోయింది. సహచరులు, అధికారులు అర్జున సారథి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

### పండగ కానుకగా మహిళలకు

## చీరలు అందజేసిన తహసీల్దార్

### కూతురి జన్మదినాన్ని పురస్కరించుకుని చీరెలు పంపిణీ

**మందమర్రి, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:**

తన కుమార్తె మనస్విని జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మండల తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్ శర్మ మహిళలకు చీరలను కానుకగా అందించారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తన కూతురు పనకంటి మనస్విని పుట్టిన రోజు సంధర్బంగా కార్యాలయ మహిళా సిబ్బందికి, రెవెన్యూ పనుల



నిమిత్తం కార్యాలయానికి వచ్చిన మహిళలకు మండల తహసిల్దార్ చీరలను పండుగ కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలను దేవతగా పూజించి, ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల పూల పండుగ బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ సద్దుల బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. తన కూతురి పుట్టినరోజు వేడుకలు ఆడంబరంగా జరుపుకోకుండా కార్యాలయ సిబ్బందితో జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. మా పాప పుట్టిన రోజున మా కార్యాలయ మహిళా సిబ్బందితో పాటు రెవెన్యూ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన మహిళలకు చీరలు పంపిణీ చేయడం వారికి ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ మహిళలకు చీరలు పంచడంలో ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా మనస్వినికి మహిళలాలు ఆశీర్వాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి రాథోడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలు లేని గ్రామానికి బిసి రిజర్వేషన్ కేటాయించారు

**కుబీర్, సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్:**

కుబీర్ మండలంలోని ఫకీర్ నాయక్ తండ గ్రామపంచాయతీలో ఉన్న మొత్తం 182 కుటుంబాలు ఎస్టీ లంబాడ సామాజిక వర్గానికి చెందినవి మాత్రమే ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొద్దిరోజుల క్రితం ప్రకటించిన గ్రామపంచాయతీ రిజర్వేషన్ లో ఫకీర్ నాయక్ తండా గ్రామానికి బీసీకి కేటాయించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ పండిత్ జాదవ్ మాట్లాడుతూ తమ తండాలో కేవలం ఎస్టి లంబాడా వర్గానికి చెందిన కుటుంబాలు మాత్రమే ఉన్నాయని,ఏ ఒక్క కుటుంబం లేని బీసీలకు సర్పంచ్ రిజర్వేషన్ ఏరకంగా ప్రకటిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.అనంతరం ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ నువ్వు కలిసి వినతి పత్రం అందించారు.

### రిజర్వేషన్ ను మార్చకపోతే ఉద్యమిస్తాం

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమ గ్రామానికి కేటాయించిన బీసీ రిజర్వేషన్ ను ఎస్టి రిజర్వేషన్ పరిధిలోకి మార్చకపోతే న్యాయబద్ధంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.గ్రామస్థాయిలో కనీస పరిజ్ఞానం లేకుండా రిజర్వేషన్లను ఎలా అమరు పరిచారంటూ ప్రభుత్వం పై మండిపడ్డారు.



# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన విడుదల అయినందున నిర్వహణలో ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన వచ్చినందున నిర్వహణకు కావలసిన ఏర్పాట్లు, బందోబస్తు, అధికారులు, సిబ్బంది నియామకం, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, రక్షణ ఏర్పాట్లు ఇతర ఎన్నికల అంశాలకు సంబంధించి అధికారులు ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే ప్రచార అంశాలను వెంటనే తొలగించాలని, మీడియాలో వచ్చే ప్రకటనలు, సోషల్ మీడియాలో ప్రచారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జెడ్.పి.టి.సి., ఎం.పి.టి.సి. ఎన్నికలు ప్రతి జిల్లాలో రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని, సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికలు ఎంపిక చేయబడిన జిల్లాలలో మూడు విడతలుగా, మిగతా జిల్లాలలో రెండు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.




ఎన్నికల నోటీసు జారీ, ఓటర్ల జాబితా ప్రదర్శన, నామినేషన్ల దాఖలు, పరిశీలన, చెల్లుబాటయ్యే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా, అప్పీలు, అప్పీళ్ల పరిష్కరణ, అభ్యర్థిత్వం ఉపసంహరణ, పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ, పోలింగ్ నిర్వహణ, రీపోల్ ఉన్నట్లయితే సంబంధిత ఏర్పాట్లు, ఓట్ల లెక్కింపు, ప్రకటన ప్రతి అంశాన్ని ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణ సజావుగా చేపట్టాలని తెలిపారు.

రాష్ట్ర అదనపు డి.జి.పి. మహేష్ భగవత్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటి చర్యలకు తావు లేకుండా బందోబస్తు నిర్వహించాలని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ భద్రత, సి. సి. టివి పర్యవేక్షణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా ఎస్. పి. కాంతిలాల్ సుభాష్, అదనపు ఎస్.పి., జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, సబ్ కలెక్టర్ జాసిన్త్ జోల్, జిల్లా రెవెన్యూ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘం నిబంధనలను జిల్లాలో కచ్చితంగా అమలు చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. రక్షణ ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్, ఎన్నికల సామాగ్రి, అదనపు సామాగ్రి సమకూర్చడం, బందోబస్తు, ఇతర అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 2 విడతలలో జెడ్ పి టి సి, ఎం పి టి సి




ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు రెండవ విడత శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా అమలు చేస్తామని, పోలింగ్ కొరకు అవసరమైన బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందం, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్, ఇతర ఎన్నికల సంబంధిత ఇబ్బంది నియామకం చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొదటి విడతలో 8 జెడ్ పి టి సి, 71 ఎం పి టి సి. స్థానాలకు, రెండవ విడతలో 7 జెడ్ పి టి సి, 56 ఎం పి టి సి స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో 5 మండలాలలో 114 గ్రామపంచాయతీలు, 944 వార్డులకు, రెండవ విడతలో 6 మండలాలలోని 113 గ్రామపంచాయతీలు, 992 వార్డులకు, మూడవ విడతలో 4 మండలాలలోని 108 గ్రామపంచాయతీలు, 938 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 15 మండలాలలో గల 335 గ్రామపంచాయతీలు, 2 వేల 874 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేస్తూ సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## పంట సాగుకు యూరియా అవసరం మేరకు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల,సెప్టెంబర్ 29, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉందని,రైతులు అవసరం మేరకు తీసుకొని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో డి సి.పి.ఎ. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌లతో కలిసి మండల వ్యవసాయ శాఖ అధికారులతో యూరియా పంపిణీ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియాను సక్రమంగా వినియోగించుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని, అవసరం మేరకు తీసుకునేలా వివరించాలని తెలిపారు. రైతులకు అందిస్తున్న యూరియా సంబంధిత వివరాలతో రిజిస్టర్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఈ - పాస్ యంత్రాలలో ఎలాంటి విభేదాలు రాకుండా చర్యలు తీసుకోవాలని, పంట సాగు సక్రమంగా జరిగేలా రైతులకు సహకరించాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ ఎరువుల దుకాణాల ద్వారా మండలాల వారీగా కేటాయించిన నిల్వలలో 50 శాతం యూరియా అందించడం జరుగుతుందని, 49 మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ చేయబడి ఉందని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హత గల ప్రతి రైతుకు పంట సాగుకు అవసరమైన యూరియా అందించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





---

## స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని తెలిపారు.సోమవారం సాయంత్రం స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు ఆమె తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎన్నికల నియమావళి అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎంపిటిసి, జడ్పిటిసి, వార్డు సభ్యుల సర్పంచి ఎన్నికల నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు. సరిపడినన్ని బ్యాలెట్ బాక్స్ లను, పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాలని, కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అంతర్రాష్ట్ర



సరిహద్దుల్లో ఉన్న జిల్లాలలో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి, తనికీలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలపై నిఘా పెంచాలని పర్యవేక్షణకు, ఫ్లయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి మాట్లాడుతూ, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా ఎన్నికలను నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు, రెవెన్యూ, తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నకల్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

## నాగపూర్ దీక్ష భూమి పరివర్తనకు తరలి రండి - భారతీయ బౌద్ధ మహాసభ పిలుపు

**వాంకిడి సెప్టెంబర్ 29,సూర్య మేజర్ న్యూస్**

అక్టోబర్ 2న మహారాష్ట్రలోని నాగపూర్ దీక్ష భూమిలో జరగనున్న ధమ్మచక్ర పరివర్తన్ జాతీయ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని భారతీయ బౌద్ధ మహాసభ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సోమవారం వాంకిడి మండలంలోని బెండార గ్రామంలో ప్రచార యాత్రను నిర్వహించారు.మంచిర్యాల నుండి బయలుదేరిన ధమ్మయాత్ర ఈ రోజు బెండార గ్రామానికి చేరుకుని గ్రామస్థులకు అవగాహన కల్పించింది. కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు కరపత్రాలు పంపిణీ చేసి, బాబాసాహెబ్ అంబేద్కర్, గౌతమ బుద్ధుల జీవిత చరిత్రలను పిల్లలకు చదివి వినిపించాలని, వారి బోధనలు ఆచరించి జ్ఞానవంతులుగా తీర్చిదిద్దాలని నాయకులు సూచించారు.



బుద్ధ-అంబేద్కర్ ఆశయాలను అనుసరించడం ద్వారా సమాజం సుఖమయం అవుతుందని వారు పిలుపునిచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, మంచిర్యాల జిల్లా ఆశన్ యశ్వంత్ మహారాజ్, ఆర్‌పిఐ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు, గుడిసెల అజయ్, రావుల నిఖిల్, శరత్, బెండార గ్రామ బౌద్ధ సమాజ్ అధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు తదితరులు పాల్గొన్నారు.